ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా జనసేన నాయకులు తోట నగేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని బృందావనం కాలనీలో ఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు, స్టిక్కర్లు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని ప్రజల నుండి స్పందన లభించిందని తోట నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాళ్ల వరహాల బాబు, మజ్జూరి నారాయణరావు, వేముల వెంకటేశ్వరరావు, జూరెడ్డి ప్రసాద్, పిన్నింటి సూరిబాబు, నారపురెడ్డి పద్మావతి, దేవాది మంగాదేవి, రాజాన ఆది, చిరుకూరి పేర్రాజు, అనిల్, రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా అక్రమ లే అవుట్లు

- గ్రామాల్లో జోరుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం
- అనుమతులు లేకుండానే ప్లాట్ల క్రయవిక్రయాలు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

విశాలాంధ్ర - పరవాడ: మండలంలోని పలు చోట్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. ఈ ప్రాంతం పారిశ్రామికంగా దిన దినాభివృద్ధి చెందుతుండటంతో ప్లాట్ల విక్రయ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. ఈ క్రమంలో యథేచ్ఛగా అక్రమ లే అవుట్లు వెలుస్తున్నాయి. కొందరు రియల్ వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వెంచర్లు వేస్తున్నారు. వీటిలో ప్లాట్లు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పకపోవచ్చు. వ్యవసాయ భూమిని ఇతర అవసరాలకు అనుగుణంగా మార్పు చేయాలంటే ముందస్తు అనుమతి అవసరం. దీనికోసం పంచాయతీ మొదలు ఆర్‌డిఒ కార్యాలయం వరకు ఫైల్ నడవాల్సి ఉంటుంది. అందుకు కొంత సొమ్ము చెల్లించి అనుమతి పొందిన తరువాత మాత్రమే వ్యవసాయ భూమిని మార్పు చేయాలి. కానీ అవేమీ ఇక్కడ కనిపించలేదు. ఎలాంటి అనుమతులు లేకుండానే అనధికార లే అవుట్లు వేసి అమ్ముకుంటున్నారు. గ్రామాల్లో రియల్ భూం సృష్టించడం, ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి ప్లాట్లను విక్రయిస్తుండడం షరా మామూలే. వీరి అక్రమాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగానే గండి పడుతోంది. ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారం ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు, నాయకులకు వరంగా కూడా మారుతోంది. పెదముషిడివాడ, వి.ఎస్.భోనంగి, వాడచీపురువల్లి, నాయుడుపాలెం తదితర పంచాయతీలతో పాటు నగరపంచాయతీ దేశపాత్రునిపాలెంలోనూ అడుగడు గునా అక్రమ లే అవుట్లే దర్శనమిస్తున్నాయి. వ్యవసాయ భూమిని ఇంటి స్థలాలుగా మార్పు చేసి క్రయవిక్రయాలు చేస్తున్నారు. వీటిలో సగానికి కూడా ముందస్తు అనుమతులు లేవు. స్థిరాస్తి వ్యాపారుల్లో చాలా మంది ఈ నిబంధనలు పాటించడం లేదు. నేరుగా ఇళ్ల స్థలాలను విక్రయిస్తున్నారు. విషయం తెలియని ప్రజలు స్థలాలను కొనుగోలు చేసి భవనాలు నిర్మిస్తున్నారు. అనుమతి లేని లేఅవుట్లతో పంచాయతీలకు, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది. పంచాయతీ అనుమతి లేకుండా ల్యాండ్ కన్వర్షన్ చేసుకోకుండా వ్యవసాయ భూముల్లో లేఅవుట్లు వేసి అమ్మేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో రియల్ వ్యాపారులు తమ దందాను యథేచ్ఛగా కొనసాగి స్తున్నారు. పుట్టగొడుగుల్లా అక్రమ లేఅవుట్లు పుట్టుకొస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చోద్యంలో కోటకొండమ్మ పండగ

విశాలాంధ్ర - గొలుగొండ: మండలంలో చోద్యం గ్రామంలో కొలువై ఉన్న గ్రామ దేవత కోటకొండమ్మ జాతర మహోత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు ఉదయం నుండి అమ్మవారిని దర్శించుకుని పసుపు కుంకుమలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. గ్రామంలో విద్యుత్ అలంకరణ నిర్వహించి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

బత్తుల తాతయ్య బాబుకి సత్కారం

విశాలాంధ్ర - మునగపాక: రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ ఛైర్మన్‌గా నియమితులైన అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబుని వడ్డాదిలో ఆయన నివాసంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ కలిసి శు భాకాంక్షలు తెలిపారు. కష్టపడే వారికి పార్టీ ఎప్పుడూ సముచిత స్థానం కల్పిస్తుందని, తాతయ్యబాబుని ఛైర్మన్‌గా ఎంపిక చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపకులు కొణిదల పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలియజేసారు. రాష్ట్ర బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనువాసరావు, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్, అనకాపల్లి పార్లమెంట్ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడు, పెంటకోట శ్రీరామ్ మూర్తి, కాండ్రేగుల శంకర్, విల్లూరి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది ద్వారా సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర - చీడికాడ: పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని వ్యవసాయ శాఖ ఏఓ యం.రమాదేవి అన్నారు. మండలంలోని చుక్కపల్లి, చీడికాడ గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి సాగులో పొటాషియం, యాజమాన్యం లింగార్షక బుట్టలు, ప్లేట్స్ ఉపయోగం వంటి వాటిపై రైతులకు వివరించారు. కొండెంపూడి శాస్త్రవేత్త బాబు రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గణేష్, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రావికమతం తహశీల్దార్‌గా వెంకటరమణ

విశాలాంధ్ర - రావికమతం: మండలానికి నూతన తహశీల్దార్‌గా నియమితులైన బి. వెంకటరమణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి ఆయన ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ సంబంధిత సమస్యలు నిర్ణీత గడువులోగా పరిష్కరి స్తామన్నారు. రెవెన్యూ సిబ్బంది దరఖాస్తుదారులకు జవాబుదారులుగా ఉండా లన్నారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి రెవెన్యూ రికార్డులు సవరించా మన్నారు. ఇంతవరకు ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ ఎస్‌ఏ.మహేశ్వరావును మునగపాక మండలానికి బదిలీ చేశారు.

వడ్డాదిలో ఇది మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మేజర్ పంచాయతీ వడ్డాది పంచాయితీ కార్యాలయంలో మంగళవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, రాష్ట్ర హౌసింగ్ బోర్డు ఛైర్మన్ బత్తుల తాతయ్య బాబు హాజరై మాట్లాడారు. పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం, ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారన్నారు. సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా దీపావళి నుండి మొదటి గ్యాస్ సిలిండర్ కూడా అందించడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం పరిశీలకులు వి.ఎస్.ఎన్.మూర్తి యాదవ్, పంచాయతీ ఈవో లవరాజు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో అండర్ -19కి వేద ఎంపిక

విశాలాంధ్ర - అనకాపల్లి: పరవాడ తిరుమల జూనియర్ కాలేజీలో జరిగిన తైక్వాండో అండర్- 19 స్కూల్ గేమ్స్ సెలక్షన్స్‌లో అనకాపల్లి శ్రీ చైతన్య కాలేజీలో చదువుతున్న వేద 49 కేజీల విభాగంలో ఎంపికైనట్లు తైక్వాండో కోచ్ సి. హెచ్.చంద్రశేఖర్ తెలిపారు. వేద ఎంపిక పట్ల ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు టి.హర్షవర్ధన్ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు పి.మురళీకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - కోటవురట్ల: చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 100 రోజులు పాలనపట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పీకే పల్లి గ్రామంలో ప్రజా వేదిక నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయడానికి కంకణం కట్టుకుందన్నారు. బోగస్ పింఛన్ల ఏరివేతపై కలెక్టర్ దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే చంద్రబాబు ప్రభుత్వం లక్ష్యమని ఆమె అన్నారు. ఉపాధి హామీ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణ, ఎస్పీ దీపిక, నర్సీపట్నం ఆర్డీఓ జయరాం, మండల ప్రత్యేక అధికారిణి ఉదయశ్రీ, ఎంపీడీవో కాశీ విశ్వనాధరావు, తహశీల్దార్ జానకమ్మ, మండల టీడీపీ అధ్యక్షులు జానకి శ్రీనివాస్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు, నక్కపల్లి మండల టీడీపీ అధ్యక్షులు వెంకటేష్, ఎస్.రాయవరం మండల టీడీపీ అధ్యక్షులు అబద్ధం, స్థానిక నాయకులు లింగం నాయుడు, సూర్యారావు, సుంకర బాబ్జి, తిరుమలరావు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - అనకాపల్లి: అఖిలభారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) అనకాపల్లి జిల్లా ప్రథమ మహాసభ ఈ నెల 28, 29వ తేదీలలో నిర్వహించడం జరుగుతుందని జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈ మహాసభకు సంబంధించిన కరపత్రాలను ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు బాలేపల్లి వెంకటరమణ, రాజాన దొరబాబు చేతుల మీదుగా కోడిగంటి గోవిందరావు భవనంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు బాలేపల్లి వెంకటరమణ, రాజాన దొరబాబు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ దేశవ్యాప్తంగా ఎన్నో విరోచిత ఉద్యమాలు నిర్వహించి బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించి ఈ దేశంలో పేద వాడికి విద్య అందకుండా జరుగుతున్న ప్రైవేటీకరణకు, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహి స్తున్న నేపథ్యంలో ఏఐఎస్ఎఫ్ అనకాపల్లి జిల్లా ప్రథమ మహాసభలు జరుపుకోవడం చాలా సంతోషమన్నారు.

ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల విరోచిత పోరా టాలు నిర్వహించి విద్యార్థుల అభ్యున్నతికి దోహద పడాలని అన్నారు. అదేవిధంగా అనకాపల్లి జిల్లా ఏఐఎస్ఎఫ్ ప్రథమ మహాసభ జరుపు కుంటున్న నేపథ్యంలో మేధావులు, విద్యార్థులు, ప్రజలు ప్రతి ఒక్కరూ సహకరించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.బాబ్జి, జి.ఫణీంద్ర కుమార్, జిల్లా నాయకులు జగదీష్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌గా నరసింహమూర్తి

విశాలాంధ్ర - నక్కపల్లి: నక్కపల్లి మండల తహశీల్దార్‌గా ఆర్.నరసింహమూర్తి నియమితులయ్యారు. ఇక్కడ బాధ్యతగా పని చేసి ప్రజలు మన్నలను పొందిన ఎస్వీ అంబేద్కర్ పరవాడ మండలానికి బదిలీపై వెళ్లారు. నరసింహమూర్తి అనకాపల్లి కలెక్టరేట్లో ల్యాండ్ విభాగంలో సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అక్కడి నుంచి బదిలీల్లో భాగంగా నక్కపల్లికి రానున్నారు. రెండు మూడు రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నారు.

కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంది

విశాలాంధ్ర - కే.కోటపాడు: గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలు అక్రమాలు సరి చేస్తూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా పాటిస్తున్నామని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మంగళవారం ఏ.కోడూరులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పైలా ప్రసాద్‌రావుతో కలిసి పాల్గొన్నారు. ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే 6 ముఖ్యమైన హామీలను అమలు చేసి అందరి మన్ననలు పొందుతుంటే వైసీపీ వాళ్లు కావాలనే ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాలనీల కోసం సేకరించిన భూసేకరణలో జరిగిన అక్రమాలు, జలజీవన్ మిషన్లో జరిగిన అవకతవకులపై విచారణ చేయిస్తామన్నారు. అనంతరం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బండారు ప్రారంభించారు. ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు అలవర్చుకోవాలని కేవలం వరి పంట కాకుండా వాణిజ్య పంటలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఏర్పాటు చేసిన జీవామృతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రంగోలి మహేష్, పూడి నారాయణమూర్తి, బొడ్డు అక్కునాయుడు దానికి వ్యవసాయ అధికారి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు వైద్యం "అందని ద్రాక్ష"

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లోని చుట్టుపక్కల సుమారు 60 గ్రామాల ప్రజలకు నిత్యం వైద్య సేవలు అందించే చోడవరం కమ్యూనిటీ ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు వైద్య సేవలు అందని ద్రాక్షగా వున్నాయని, ప్రభుత్వం నుండి లక్షలాది రూపాయలు వేతనాలు తీసుకుంటున్న వైద్యాధికారులు, బహిరంగ మార్కెట్ లో ప్రైవేటు వ్యాపారాలు చేస్తూ పేదలను పీడిస్తున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు ఆరోపించారు. ఈ మేరకు ఆయన స్థానిక మీడియాకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు ధర్మాసుపత్రిగా పిలిచే ప్రభుత్వ ఆసుపత్రిలో ధర్మం లోపిస్తోందని అన్నారు. చోడవరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, డ్రాయింగ్ అధికారి హెూదా గల చిన్న పిల్లల వైద్యుడు ఎల్.వినయ్ కుమార్ 'నక్షత్ర' పేరుతో ప్రైవేటు క్లినిక్ నడుపుతూ, ఇక్కడకు వచ్చే రోగులకు నక్షత్రాలు చూపెడుతున్నారని తెలిపారు. అలాగే ఫిజియోథెరపీ వైద్యులు రవికుమార్ కొత్తూరులో శివాలయం ఆర్చ్ ఎదురుగా ప్రైవేటు క్లినిక్ నిర్వహిస్తూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరు కాయలుగా నిర్వహించుకుంటున్నారని అన్నారు. చోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేందుకు వైద్య ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కార్మికుల భద్రతకు యాజమాన్యాలు ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: పరిశ్రమల భద్రతకు పటిష్టమైన ప్రణాళికలు అమలు చేయాలని అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి చిన్ని కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జెఎన్. ఫార్మా సిటీలోని ఎంఎఎస్ఆర్ఎం సమావేశ మందిరంలో లోకల్ క్రైసిస్ గ్రూప్ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎల్‌సిజి చైర్ పర్సన్, ఆర్డిఓ చిన్ని కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల భద్రతకు పరిశ్రమల యాజమాన్యాలు అధిక ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. అసెన్షియా పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదాల వంటివి మరలా పునరావృతం కాకుండా పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాల న్నారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల పూర్తి వివరాలు జిల్లా ఉన్నతాధికారులకు నివేదించాలన్నారు. భద్రతకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగితే వెంటనే స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ మాట్లాడుతూ మాక్ డ్రిల్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సేఫ్టీ ఆడిట్లు నిర్వహించి వాటి నివేదికలు యాజమాన్యాలు తప్పకుండా అమలు చేయాలన్నారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పైడి చిన్నారావు మాట్లాడుతూ పరిశ్రమల్లో ముందస్తు తనిఖీలు నిర్వహించి, ఆఫ్ సైట్, ఆన్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్‌లు పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్. ఫార్మా సిటీ సెక్రటరీ జె.సుబ్బారావు, లోకల్ క్రైసిస్ గ్రూప్ సభ్యులు డాక్టర్ వాకా చంద్ర శేఖర్ రెడ్డి, డాక్టర్ హనుమంతు లక్ష్మణరావు, జి.రాకేష్ కుమార్, 189 వివిధ పరిశ్రమల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రశాంతంగా మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - యస్.రాయవరం: ఎస్.రాయవరం మండల పరిషత్ సర్వసభ సమావేశం ప్రశాంతంగా జరిగింది. మంగళవారం మండల పరిషత్ అధ్యక్షురాలు కోన లోవ లక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శాఖల వారీగా అధికారులు తమ వివరాలను సభకు విన్నవించారు. ఉద్యాన శాఖ ద్వారా పంటలు సాగు చేసుకునే రైతులకు ఇచ్చే సబ్సిడీలు వివరాలను ప్రజలకు తెలిసేలాగా ప్రజాప్రతినిధులకు ముందుగా చెప్పాలని సభ్యులు కోరారు విద్యుత్ శాఖ ద్వారా ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకున్నందుకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యుత్ శాఖ అధికారి ప్రజాప్రతినిధులను కోరారు. మండలంలోని మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ లోపం కనిపిస్తుందని తమ దృష్టికి వస్తుందని దానిపై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులకు జెడ్పిటిసి కాకర దేవి సూచించారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటాదని పాఠశాల తనిఖీ చేస్తామని విద్యాశాఖ అధికారి తెలిపారు. సాగునీటి వనరులు సక్రమంగా లేకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నామని సభ దృష్టికి సభ్యులు తీసుకురావడంతో ఇరిగేషన్ ఏఈ భాను స్పందిస్తూ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సైతారు పేట వద్ద కాలువకు గేట్లు లేక నీరు వృధాగా పోతుందని ఎంపీటీసీ సేనాపతి రాము, సర్పంచ్ రావి రమణబాబు ఏఈ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు జల్ జీవన్ మిషన్ ద్వారా పైప్ లైన్లు వేసి రోడ్డును పూర్తిగా త్వవడం జరిగిందని వాటిని మరమ్మతులు పూర్తి చేయాలని కోరారు పైపులను ట్రయల్ రన్ పూర్తయితే మిగతా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. బంగారమ్మ పాలెం గ్రామంలో త్రాగునీటి ట్యాంకు నిర్మాణం నిలిచిపోయిందని ఆ సమస్య పరిష్కరించాలని సర్పంచ్ మైలపల్లి శ్రీను ఏఈ శ్రీనివాసు ను అభ్యర్థించారు. వమ్మవరం గ్రామంలో జల్ జీవన్ మిషన్ లో భాగంగా ప్రతి ఇంటికి కులాయి ద్వారా త్రాగునీరు అందడానికి కారణమైన ఏఈ శ్రీనివాసు కు ఎంపీటీసీ బలం సూరిబాబు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపట్టే రోడ్లు కాలువలు పనులు సర్పంచులకు తెలవకుండా చేస్తున్నారని తిమ్మాపురం సర్పంచ్ కర్రి సత్యనారాయణ ఏఈ దుర్గాప్రసాద్ అడగడం జరిగింది. ఏఈ స్పందిస్తూ గతంలో ఉన్న జీవో ప్రకారం గానే పనులు నిర్వహిస్తారని గ్రామ ప్రజాప్రతినిధులకు తెలియజేస్తామని తెలిపారు. ధర్మవరం నుండి ఎస్. రాయవరం, రేవు పోలవరం నుంచి బంగారమ్మ పాలెం కు తారు రోడ్డు నిర్మాణం కు నిధులు మంజూరు చేయడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభిస్తామని ఆర్ అండ్ బి ఏ ఈ సుజాత సభ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు మాట్లాడుతూ ధర్మవరం నుండి ఎస్. రాయవరం రోడ్డు వెడల్పు చేయాలని అది చేయకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అభ్యర్థించారు. కొన్ని సమస్యలను ప్రజాప్రతినిధులు తెలియజేశారు. ప్రతి సభలో జరిగే సమస్యలు వివరాలు మరల వచ్చే సమావేశానికి ఎంతవరకు పరిష్కరించారని తెలియజేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ కుమార్ స్వామి, వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - రాంబిల్లి: రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలనుసరించి వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ప్రతి మంగళ, బుధవారాలలో రోజుకు రెండు గ్రామాల చొప్పున పొలం బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని యలమంచిలి మండల వ్యవసాయ అధికారిణి సి.సుమంత ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో కొప్పుగొండుపాలెం, పెదకలవలపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమంత మాట్లాడుతూ మండలంలో గల అన్ని గ్రామాల్లో ఉదయం 8:30 గం నుండి సాయంత్రం 5:30 గం వరకు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు ద్వారా నిర్వహించబడుతుందని రోజుకు రెండు గ్రామాల చొప్పున వారంలో నాలుగు గ్రామాలలో రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. రైతుల సమక్షంలో వ్యవసాయ సంబందిత అధికారులు పంట పొలాలను పరిశీలించి అదే గ్రామంలో గ్రామ సభ నిర్వహించుకుని పంటలపై వ్యాపించే చీడపీడలకు సంబంధించిన నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించి, లాభసాటి వ్యవసాయం చేయడంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనకాపల్లి
పేజి: 2
బుధవారం 25, సెప్టెంబర్, 2024

ఎంపీడీఓగా సీతారామరాజు

విశాలాంధ్ర - నక్కపల్లి: నక్కపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎఫ్ఎసి ప్రస్తుతం ఏవోగా పని చేస్తున్న దెందుకూరు సీతారామరాజు నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాత్రి ఉత్తర్వులు అందాయి. ఇక్కడ పనిచేసిన వి.శ్రీనివాసరావు బదిలీపై తూర్పుగోదావరి జిల్లాకు వెళ్లారు. సీతారామరాజు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర మంత్రి వంగలపూడి అనితమ్మలను మర్యాదపూర్వకంగా కలిశారు. నక్కపల్లి మండలాన్ని ప్రజలందరి సహకారంతో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సీతారామరాజును పలువురు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలిపారు.

వరద బాధితుల కోసం ఏసీఏ రూ.కోటి ఆర్థిక సహాయం

- సీఎం చంద్రబాబును కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కును అందజేసిన పాలకవర్గం సభ్యులు

విశాలాంధ్ర - పిఎం పాలెం: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) తరపున వరద బాధితుల సహాయార్థం రూ. కోటి విలువ చేసే చెక్కును ఏసీఏ పాలకవర్గం సభ్యులు మంగళవారం సీఎం చంద్రబాబుకు అందజేశారు. ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని), కార్యదర్శి సానా సతీష్ బాబు, ఉపాధ్యక్షుడు పి. వెంకట రమణ ప్రశాంత్, కోశాధికారి దండమూడి శ్రీనివాస్, కౌన్సిలర్ డి. గౌర్ విష్ణు తేజ్ లు విజయవాడలో

సీఎం చంద్రబాబును కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం చెక్కును అందజేశారు. ఏసీఏ నూతన పాలకవర్గం సభ్యులు ఇటీవల కొలువుదీరిన సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వరద బాధితుల సహాయార్థం ఏసీఏ తరపున అధ్యక్షుడు కేశినేని శివనాథ్ సీఎం సహాయ నిధికి రూ. కోటి విరాళం ప్రకటించిన విషయం తెలిసిందే. వరద బాధిత కుటుంబాల కోసం కొనసాగుతున్న సహాయ, పునరావాస ప్రయత్నాలలో ఈ సహకారం సహాయపడుతుందని ఆశిస్తున్నట్లు ఈ సందర్భంగా వారు వెల్లడించారు.

ఎంపీడీవోగా డాక్టర్ జానకి

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా డాక్టర్ వి.జానకి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో భీమిలిలో ఎంపీడీవోగా విధులు నిర్వర్తించి ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ఆనందపురం ఎంపీడీవోగా ఇక్కడికి బదిలీపై వచ్చానని మండల పరిషత్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు కాగా ఇక్కడ పని చేసిన ఎంపీడీవో అడప లవరాజు అరకు మండలానికి బదిలీపై వెళ్లారు. నూతన ఎంపీడీవోకు పలువురు సిబ్బంది శు భాకాంక్షలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - మల్కాపురం: స్థానిక సమస్యలు పరిష్కరించాలని 4వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు మంగళవారం జీవీఎంసి మేయర్ హరి వెంకట కుమారి, జీవీఎంసి కమిషనర్ సంపత్ కుమార్‌లను కలసి వినతిపత్రాలు అందించారు. యారాడ రోడ్డు నిర్మాణం కొరకు, కాకరలోవ రిటైనింగ్ వాల్ నిర్మాణం, ఏకేసి కాలనీ ఎంట్రన్స్ డబల్ రోడ్డు నిర్మాణం, వాంబే, టిడ్కో గృహాలకు సెకండ్ ఫ్లోర్‌కి వాటర్ సమస్య పరిష్కరించాలని కోరారు.

మండల డిఈఈగా రాజశేఖర్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - ఆనందపురం: విద్యుత్ శాఖలో మంగళవారం పలువురు బదిలీలయ్యారు అందులో భాగంగా ఆనందపురం మండలం డిఈఈగా ఎస్. రాజశేఖర్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన కిరణ్ కుమార్ బదిలీపై మధురవాడ వెళ్లారు. ఈ సందర్భంగా ఆనందపురం ఏఈ సురేష్ కుమార్, సిబ్బంది పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

మండల స్థాయి క్రీడలు ప్రారంభం

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలంలోని మంగళవారం కేజీబీవీ పాఠశాలలో స్థానిక ఎంపీపీ కే.రాంబాబు ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడల పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాభ్యాసమే కాకుండా క్రీడల్లో కూడా ప్రావీణ్యం సంపాదించినట్లయితే మానసికంగానూ శారీరకంగానూ ఎంతో ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. మరింత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జాతీయ, అంతర జాతీయస్థాయిలో ఖ్యాతి గడిస్తారని తద్వారా వారి తల్లిదండ్రులకే కాకుండా గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకొచ్చిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఎస్ గిరిబాబు, విద్యాశాఖ అధికారి రమణ, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల పిఈటిలు తదితరులు పాల్గొన్నారు.

టెన్నికాయిట్ క్రీడాకారులకు శిక్షణ పూర్తి

విశాలాంధ్ర - అనకాపల్లి: సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 4 వరకు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో గ్రీన్ ఫీల్డ్ క్రీడా మైదానం లో జరగబోవు 36వ జాతీయ సబ్ జూనియర్ బాలబాలికల టెన్ని కోయిట్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు అనకాపల్లి మహాత్మ జ్యోతి బా పూలే ఆంధ్రప్రదేశ్ వెనకబడిన తరగతుల గురుకుల పాఠశాల క్రీడామైదానంలో ఈనెల 16వ నుండి ఈ శిక్షణ శిబిరం నిర్వహించామని తెలిపారు.ఇక్కడ శిక్షణ పొందిన క్రీడాకారులు జాతీయ క్రీడ పోటీల్లో పాల్గొంటారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్ని కోయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, అధ్యక్షులు వైడి రామారావు తెలిపారు. క్రీడాకారులను రాష్ట్ర సంఘ చైర్మన్ పిజివిఆర్ నాయుడు (గణబాబు) ఎమ్మెల్యే అభినందించారు, శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ అభివృద్ధి అధికారి యల్ వి రమణ సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు ఎల్లపు గోవింద నూక అప్పారావు)వాలీబాల్ గోవిందా) పి. రమణారావు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఆంధ్రప్రదేశ్ టెన్నికోయిట్ అసోసియేషన్ శిక్షకులు జి రాజు, ఎం జె పి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మదన్ అంతర్జాతీయ టెన్నికాయిట్ క్రీడాకారుడు పి జె ఎం డి రామారావు, వి వినయ్ కుమార్ శిక్షకులగా పాల్గొన్నారు క్రీడాకారులను ఉద్దేశించి అనకాపల్లి జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ అధికారి ఎల్ వి రమణ మాట్లాడుతూ. క్రీడల వల్ల మనోధైర్యం, మానసిక వికాసం, ధైర్య సాహసాలు, క్రమశిక్షణ అలవారుతుందని ఇప్పటికే ఈ టెన్నికోయిట్ క్రీడలో పాల్గొన్న అనేక మంది క్రీడాకారులు సుమారుగా 39 లక్షల రూపాయలు క్రీడా ప్రోత్సకాహాలు అందుకున్నారు.రాబోయే రోజుల్లో జాతి అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు ఉద్యోగం ఉన్నత కూడా దొరుకుతుంది ఇప్పటికే పోస్టల్ డిపార్ట్మెంట్ లో ముగ్గురు క్రీడాకారులకి ఉద్యోగ అవకాశాలు రావడం జరిగిందని రాబోయే రోజుల్లో మీరు కూడా సాధించాలంటే మంచి నడవడికతో కూడిన క్రీడలను నేర్చుకుని అది ప్రదర్శించి జమ్మూలో జరిగే జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడా పతాకాన్ని ఎగరవేయాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఎన్ వి సత్యనారాయణ మాట్లాడుతూ. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుందని అందుకు క్రీడల్లో నైపుణ్యం పొంది అనేక ఉద్యోగాలు సంపాదించుకున్న జాతీయ ఖో ఖో, కబడ్డీ ,వాలీబాల్ టెన్నికాయిట్ క్రీడాకారులను ఉదాహరణ అని అన్నారు. అలాగే మీరు కూడా అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. జాతియ పోటీల్లో పాల్గొని తుది జట్టును కేఎన్వి సత్యనారాయణ తెలియజేశారు. బాలికల విభాగంలో కె జ్యోతిక హెచ్ స్పందన , హెచ్ దీక్షిత, (అనంతపూర్) ఆర్ సంస్కృతి (పశ్చిమగోదావరి) కే ఇందు (విజయనగరం) పి శ్రావణ (శ్రీకాకుళం) అలాగే బాలుర విభాగంలో ఎన్ గౌతమ్ సంజయ్(అనంతపూర్) ఎస్ సాయికుమార్(విజయనగరం), కే శివ శంకర్ ప్రసాద్(తూర్పుగోదావరి జిల్లా), జి మహీధర్(అనంతపూర్), బి సత్యనారాయణ (తూర్పుగోదావరి), డి రోహిత్ కుమార్(విశాఖపట్నం).

పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా పూజలు

విశాలాంధ్ర - గొలుగొండ: తిరుమల తిరుపతి దేవస్థానంలో మహా ప్రసాదమైన లడ్డులో గత వైసీపీ ప్రభుత్వం జంతు అవశేషాలు కలిపినందుకు నిరసనగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా మంగళవారం గొలుగొండ మండలం లింగంపేట నూకాంబిక ఆలయంలో జనసేన నాయకులు దీక్షా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ తిరుమల ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. గత వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో టీటీడీలో జరిగిన అవకతవకలు, అక్రమాలు, అపచారాలపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. తిరుమలలో జరిగిన ఘటన మరి ఎప్పుడు భవిష్యత్లో జరగకుండా చూసేలా ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కోట్లాది మంది శ్రీవారిని నమ్మే భక్తులను తిరుమల లడ్డు కల్తీ ఘటన ఆవేదన గురి చేసిందన్నారు. తిరుమల లడ్డూలో జంతువు కొవ్వు కలపడం అనేది నీచమైన చర్య అన్నారు. దీని కోసం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్ష చేపడుతున్నారని, దానికి మద్దతుగా ఈ కార్యక్రమం చేపట్టామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు సీనియర్ నాయకులు రేగుబల్ల సాంబమూర్తి (శివ) దుంగల రమేష్. బంగారం. బి. సి. సేల్.అధ్యక్షుడు.. సలాదుల ప్రసాదు. మరిస స్వామి నాయుడు. మద్దపు కామ నాయుడు.పెద్దాడ ప్రసాదు. మాడెం నాగేశ్వరరావు.రాయి కృష్ణ.జనసైనికులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అయ్యన్న విద్యాసంస్థలు విరాళం

విశాలాంధ్ర - కె.కోటపాడు: వరద బాధితులకు ఆర్థిక సాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందించిన అయ్యన్న విద్యాసంస్థల యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు స్ఫూర్తిదాతలని మాడుగుల ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మంగళవారం అయ్యన్న విద్యాసంస్థల ఆవరణలో లక్షా 53వేల 650 రూపాయల చెక్ ను ఎమ్మెల్యే బండారుకు విశ్రాంత వీసీ ప్రొఫెసర్ ముర్రు ముత్యాలనాయుడు చేతుల మీదుగా డాక్టర్ ఖాశీం అందచేశారు. ఈ సందర్భంగా అయ్యన్న విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఖాశీం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద బాధితులకు సాయం అందించిన సంస్థల అధినేత డాక్టరు ఖాశీంను ప్రశంసించారు. టిడిపి మాడుగుల నేత పైలా ప్రసాదరావు మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొందించడం అభినందనియమన్నారు . డిసిసిబి మాజీ డైరెక్టరు చల్లా సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ నాణ్యమైన విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న అయ్యన్న విద్యాసంస్థల యాజమాన్యంను అభినందించారు.విరాళాలు అత్యధికంగా సేకరించిన విద్యార్థులు జొమ్మల హేమ దుర్గాభవానీ, ఎ.హెత్విక్ సాయి విహాన్, ఎస్.రేవతి, కరక శంకరరావు, సమ్మింగ చూర్ణికలను ఎమ్మెల్యే బండారు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో సీఐ పైడపునాయుడు, ఎంఈఓ కూనిరెడ్డి సత్యనారాయణ, మండల టిడిపి అధ్యక్షుడు రొంగలి మహేష్, క్లస్టర్ ఇంచార్జి కన్నూరు సూర్యనారాయణ, సీనియర్ నాయకులు కశిరెడ్డి అప్పలనాయుడు, బత్తి వెంకటరమణ, నాయకులు సబ్బవరపు రాము నాయుడు,జూరెడ్డి రాము, పూడి నారాయణ మూర్తి, దోకల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వెల్లంకి, వేమలవలసలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలంలో వెల్లంకి, వేములవలస, గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యసాయ అధికారి కె.అప్పలస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రతి మంగళవారం, బుధవారాల్లో ఉంటుందని ఉన్నారు. ఉదయం ఒక గ్రామం, మధ్యాహ్నం వేరే గ్రామంలో ఉండేటట్లు గ్రామాల వారిగా షెడ్యూల్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అధికారులు ప్రతి గ్రామంలో పర్యటించి రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్న వారితో చర్చించి తగు సలహాలు సూచనలు ఇవ్వాలని తెలియజేశారు. అదేవిధంగా ఏపీఎంఐపి పిడి ఎం.మన్మథరావు మాట్లాడుతూ డ్రిప్, స్ప్రింక్లర్ వాటికోసం వివరంగా రైతులకు తెలియజేశారు. కావలసిన రైతులు ఈ పంచాయతీలో రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. జిల్లా ఉద్యానవనాధికారి కె. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సేడ్ నట్స్ ఉపయోగించి రైతులు అధిక ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ సంధ్యా రత్నప్రభ మాట్లాడుతూ చీడ పీడల గురించి వివరించి వాటి తగ్గ నివారణ చర్యలపై సూచించారు. ప్రకృతి వ్యవసాయం విభాగం ఎన్ఎఫ్ఏ శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ ప్రకృతి ప్రకృతి వ్యవసాయం లొ పంటలను పండించే విధానం, పురుగులు తెగులు నివారణకు, ఏ విధంగా సాగు చేయాలో రైతులకు మార్కెటింగ్ ఏ విధంగా చేయాలో తెలియజేశారు. అనంతరం అధికారులు పొలాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ రామారావు, వెల్లంకి సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, వైస్ సర్పంచ్ కంచరపు శ్రీనివాసరావు, ఎంపీటీసీ పడాల అప్పలనాయుడు, బీపీ కల్లాలు సర్పంచ్ కోన పైడ్రాజు శ్రీనివాసరావు, వి ఏ లు రమేష్, గౌష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

స్పేసెస్ డిగ్రీ కళాశాల విద్యార్థులచే "స్వచ్ఛతా హి సేవ"

విశాలాంధ్ర - పాయకరావుపేట: స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ అయిన స్పేసెస్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్. దినోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ పిలుపునిచ్చిన "స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమవిలో భాగంగా మండలంలోని పాల్మాన్ పేట సముద్ర తీరంలో పేరుకుపోయిన వ్యర్థాలను, ప్లాస్టిక్ కవర్లను తొలగించారు. అలాగే విద్యార్థులచే స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించి అందరూ పర్యావరణాన్ని కాపాడాలని అది మనల్ని కాపాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు, ప్రోగ్రాం ఆఫీసర్లు వి.భాస్కర్ రావు, జి.తాతయ్య నాయుడు పాల్గొన్నారు.

రెవెన్యూ కార్యాలయంలో అసైన్డ్ భూములు తాలూకా పత్రాలు పరిశీలన

131 ఎకరాల విస్తీర్ణం గల పలు పత్రాలు తనిఖీలు
ముందుగా గండిగుండం, భీమన్న దొరపాలెం
114 మంది రైతులు పత్రాలు
ముగ్గురు సభ్యులతో కూడిన బృందం
ముమ్మరంగా తనిఖీలు నిర్వహించిన అధికారులు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలంలో గతంలో ఫ్రీ హెూల్డ్ లో ఇచ్చిన భూములు ప్రభుత్వం ఉత్తర్వులు ప్రకారం రీ సర్వే చేయబడిందా లేదా అనే విషయంపై ఆనందపురం మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం కార్యాలయంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. విఎం ఆర్డిఏ,డిప్యూటీ కలెక్టర్ కీర్తి, విఎంఆర్డీఏ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మారెడ్డి, విశాఖ ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ ఆధ్వర్యంలో పత్రాలు పరిశీలన చేశారు అందులో భాగంగా విలేజ్ సంబంధిత పత్రాలలో గండిగుండం రెవెన్యూ పరిధిలో సుమారు వందమంది రైతులు ఎక్సైడ్ భూములు పత్రాలను, భీమన్న దొరపాలెం 14 మంది రైతులు పత్రాలను మొత్తంగా 131 ఎకరాల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించారు అందులో ఎంత మేరా రిజిస్ట్రేషన్ చేశారు నిజమైన రైతులా కాదా లేదా జివి కం సేల్ చేశారా వివరాలన్నీ క్షుణ్ణంగా పరిశీలిస్తామని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తనిఖీలు నిర్వహించి ఫీల్డ్ లో ఉన్నారా లేదా అనే విషయంపై పూర్తిస్థాయి నివేదికను తయారు చేస్తామని, రీ సర్వే లో నిర్వహించిన రికార్డులు మొత్తం పరిశీలన చేస్తామని గతంలో డి ఆర్ లిస్టులో ఉన్న వాటికే చేశారా టెన్ వన్ పత్రాలు ఆధారంగా చేశారా పూర్తిస్థాయి నివేదిక జిల్లా జాయింట్ కలెక్టర్కు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల తాసిల్దార్ పేర్లి శ్యామ్ ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ రాజేష్ ,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ విజన్ ప్రణాళిక

కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: సమ్మిళిత ఆర్థిక విధానాలకు, అభివృద్ధి అంశాలకు ప్రధాన్యత ఇస్తూ విజన్ ప్రణాళికలు రూపొందించాలని మండల స్థాయి అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. స్వర్ణాంధ్ర - 2047లో భాగంగా జిల్లాలోని ప్రధాన అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. మంగళవారం సాయంత్రం అన్ని మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన వివిధ అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. విజన్ ప్రణాళికలు రూపొందించటంతో అనుసరించాల్సిన పద్ధతులపై, విధివిధానాలపై అవగాహన కల్పించారు. శాఖల వారీగా జాబితాలను చేసే క్రమంలో జిల్లా స్థాయి అధికారుల సహాయాన్ని తీసుకోవాలని చెప్పారు. క్షేత్ర స్థాయి అంశాలకు ప్రధాన్యత ఇస్తూ 2024-29 కాలానికి అనుగుణంగా ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. వీసీలో సీపీవో శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి అప్పలస్వామి, మత్స్యశాఖ జేడీ విజయ, పశుసంవర్ధక శాఖ జేడీ రామకృష్ణ, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల క్షేత్ర స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.